అనాథబాలుడు

గోపీచంద్

నేను గదిలోకి వెళ్లాను. గదిలోనుంచి పారిపోవాలనిపించింది. బడిలోనుంచి పారిపోవాలనిపించింది ఎక్కడికి? ఎవ్వరూ కనిపించనిచోటుకీ, ఎవ్వరికీ కనపడని చోటుకీ పారిపోవాలనిపించింది. మా అమ్మే వుంటే ఆమెను కావిలించుకుని యేడ్చేవాణ్ణి. మొన్న వాళ్ళబ్బాయికి ఏడుపువస్తే వాళ్ళ అమ్మ ఒళ్ళోకి తల

అట్లా ఏడ్చేవాణ్ణి. నాకు అమ్మలేదు, యెవరికి చెప్పుకొని ఏడ్వను?

అంతలో నాతో ఆ బళ్లో చదువుకునే పిల్లలు, రాముడూ, భీముడూ వచ్చారు. 'ఎందుకురా దొరగారు అడిగితే చెప్పలేదు' అన్నాడు రాముడు. 'దొరగారికే ఎదురు తిరిగవు. ఇక్కడనుంచి వెళ్ళగొడితే తిండిలేక మాడిచస్తావు' అన్నాడు

కోస్తారు' అన్నాడు రాముడు.

నేను అట్లాగే మంచున్నాను. నేను చేసినపని తప్పేనేమో! ఎందుకు చేశానో నాకే తెలియదు. దొరగారు అడిగిందానికి జవాబు చెపితే ఏంపోయింది! ఎన్నిసార్లు వారు అడగలేదు! ఎన్నిసార్లు నేను చెప్ప లేదు. కాని ఈసారి నాకెందుకో జవాబు చెప్ప బుద్ధిపుట్టలేదు. దొరగారికి కోపం వచ్చిందంటే వస్తుంది మరి!

జరిగిన సంగతంతా ఒక్కసారి జ్ఞాప కానికి వచ్చింది నాకు. ఆపుకుందామను కున్నా ఆగకుండా కళ్లవెంట నీళ్ళు కారు తున్నాయి. ఈ లోకంలో అనేకమంది పిల్లలున్నారు. వాళ్ళకు లేని కష్టం నాకెందుకు వచ్చింది! ఈ బళ్లో నాకుమల్లే తల్లీతండ్రీ లేనివాళ్ళు అనేకమంది చదువుకుంటున్నారు. వాళ్లెవ్వరూ నాకు మల్లే యాతనపడుతున్నవాళ్ళు లేరు. వాళ్ల నవ్వుతూ కేకలు పెడుతూ ఆడుకుంటూనే వుంటారు. నాకు మాత్రం ఆడుకో బుద్ధి అవదు. వాళ్ళతో కలిసివుండ బుద్ధిఅవదు కూడాను.

నేను ఒక పల్లెటూళ్లో పుట్టాను. అమ్మా, అయ్యా తప్ప నాకు తెలిసినంత వరకు, మాకు చుట్టాలెవ్వరూ ఆ వూళ్ళో లేరు. మా అయ్య ఎక్కడినుంచో బతక టానికి ఆ ఊరు వచ్చాడట. మా అయ్య కూలిచేసుకుంటూ వుండేవాడు. ఎక్కువగా రాళ్ళుకొట్టే పనికి వెళ్ళేవాడు. ఆ రాళ్ళు కొట్టే పనిమీద ఒక మేస్త్రీ వుండేవాడు.

ఆ మేస్త్రీ అప్పుడప్పుడూ మా ఇంటికి వచ్చిపోయేవాడు. ఆయనకు మా అమ్మ అంటే ఎక్కువ ఇష్టం. ఇల్లు జరగ నప్పుడు ఆయన డబ్బుకూడా యిస్తూ వుండేవాడు. ఆ మేస్త్రీ మా యింటికి రావటం మా అయ్యకు గిట్టేదికాదు.

ఒకరోజు ఆమేస్త్రీ ఆయన మా ఇంటికి వచ్చాడు. మా అమ్మా ఆయనా చాలాసేపు మాట్లాడుకుంటూ కూర్చున్నారు. అవ్వాళ ఏం జరిగిందో ఏమో. మా అమ్మ ఏడుస్తూ ఆయనకు ఏమేమో చెప్పింది. ఆయన మా అమ్మను ఓదార్చాడు. వెళ్లేటప్పుడు కొద్దిగా డబ్బిచ్చి వెళ్లాడు. ఆ రాత్రి ఎని మిది గంటలకు మా అయ్య ఇంటికి వచ్చాడు. అది మామూలే. అట్టావచ్చి అమ్మతో కజ్జాపెట్టుకుని కొడుతూవుండటం కూడా మామూలే

వచ్చీ రావటంతోనే, "వాడు వచ్చా డటే ఇక్కడికి?" అని అడిగాడు.

అయ్య ఎవర్నిగురించి అడుగు తున్నాడో అమ్మకు తెలుసు. "వచ్చాడు" అంది అమ్మ.

"వాడితో ఏమేమి చెప్పావ్?" అని అడిగాడు అయ్య.

"చెప్పటానికి ఏముంది? నీకోసమే వచ్చాడు. నిన్నడిగాడు. లేదన్నాను. వెళ్లి పోయాడు" అంది అమ్మ.

"అబద్ధాలు ఆడతావటే నాతో? నిన్ను కట్టుకుంది వాడా, నేనా?" అని మీదపడి కొట్టాడు. అమ్మని గొంతుపట్టుకుని నులి



ఏం మాట్లాడుకున్నారో!

"రేపు పట్టణం వెళ్దాం వస్తావా, అబ్బాయీ?" అని అడిగిందా పంతులమ్మ.

"వస్తాను" అన్నాను. ఎక్కడైతే నాకేం? ఇక్కడ నాకు వున్నదేమిటి? అక్కడ లేనిదేమిటి?

"అక్కడ బళ్లో జేరిపిస్తాను, చదువుకుందువుగాని" అన్నది.

తల్లీతండ్రీ లేనివాళ్ళకి-అంటే దిక్కు లేని వాళ్ళకి ఆ పట్టణంలో బడివుందనీ, వారు అక్కడే అన్నంపెట్టి చదువు చెపుతారనీ చెప్పింది. అయితే ముందు కొద్దిగా డబ్బు కట్టాలని చెప్పింది. ఒక ఏభై రూపాయిలు ఆ యమ్మ ఇస్తే, తనొక ఏభై రూపాయలు ఇచ్చి ఆబళ్ళో చేర్పిస్తానన్నది. తరువాత చదువుకున్నన్ని రోజులూ అన్నానికి బట్టకిగాని, చదువుకు గానీ ఏమీ కట్టవలసిన పనిలేదని, అన్నీ వాళ్ళే చూచుకుంటారనీ చెప్పింది.

ఎక్కడ తెచ్చిందో ఆ యమ్మ ఏభై రూపాయిలు తెచ్చి ఆమె చేతుల్లో పోసింది. మరునాడు మే మిద్దరం పట్టణానికి బయలుదేరాం. ఆ యమ్మకు, పాపం, నన్ను విడిచి పెట్టటం కష్టం అయింది. కళ్ళ వెంట నీళ్లు పెట్టుకుంది.

మేము ఆ రాత్రంతా రైల్లో ప్రయాణం చేశాము. తెల్లవారి పది గంటలకు పెద్ద స్టేషన్లో దిగాం. నేను అంతకు ముందు రైలు ప్రయాణం చేసినవాణ్ణికాదు. ఇంత పెద్ద భవంతీ ఇంతమంది మనుష్యులీ

చూచినవాణ్ణి కాదు. నా కంతా గమ్మత్తుగా, గందరగోళంగా వుంది.

నన్ను తీసుకు వచ్చిన పంతులమ్మ గేట్లో వున్నాయనకు టిక్కెట్టు ఇచ్చింది. "ఇక్కడే నుంచో అబ్బాయ్, ఇప్పుడే వస్తాను" అని చెప్పి బయటకు వెళ్లింది. నేను అక్కడే నుంచున్నాను.

జనం తుకిడీలు తుకిలుగా వస్తున్నారు, వెళ్తున్నారు. పక్కన మంచి మంచి బొమ్మలున్న బుక్కులు అమ్మే కొట్టు వుంది. ఎదురుగా వున్న రోడ్డుమీద కారులూ, ట్రాములూ గోల చేసుకుంటూ వెళుతున్నాయి. వాటిపేర్లు నాకు అప్పుడు తెలియవు తరువాత తరువాత తెలిసింది. అప్పుడు మాత్రం నా కళ్లను నేనే నమ్మలేకుండా చూస్తూ నుంచున్నాను. అట్లా ఎంతసేపు నుంచున్నానో ఏమో! గబుక్కున నన్నక్కడ నుంచోబెట్టి వెళ్లిన పంతులమ్మ జ్ఞాపకం వచ్చింది. ఆవిడ రాలేదు. ఎంతసేపు నిలబడి చూసినా రాలేదు. కడుపు కొర కొర మంటూ వుంది. రైలెక్కింతర్వాత ఇంతవరకూ నోట్లోకి ఒక్క మెతుకయినా వెళ్లలేదు. ఆమె ఏదో కొనుక్కు తింది; నాకు మాత్రం పెట్టలేదు.

నాకు ఏడుపు వచ్చింది. బిగ్గరగా ఏడ్చాను. నా ఏడుపుకి నాకే సిగ్గువేసింది. కాని ఏడుపు ఆపలేక పోయాను. చుట్టు పక్కల నిలబడ్డ వాళ్లంతా నన్నే చూస్తూ నిలబడ్డారు. ఎవరన్నా దయతలచి పలకరిస్తారేమో అనుకున్నాను. ఎవ్వరూ పలకరించలేదు. కాసేపు నిలబడి చూసేవారు. ఎవ్వరి దారిన వాళ్లు వెళ్ళేవారు. గేట్లో వుండి టిక్కెట్లు తీసుకుంటున్న మనిషి, "పో ఇక్కడనుంచి" అని గదమాయించి రెక్కపట్టుకొని ఈడ్చుకు వెళ్లి, రోడ్డు మీదకు తోశాడు. ఎక్కడికి వెళ్లేటట్టు, ఎటు వెళ్లేటట్టు! రోడ్డెమ్మటే నెమ్మదిగా నడిచాను. పంతులమ్మ యెక్కడన్నా కనిపిస్తుందేమోనని అటూ ఇటూ చూస్తూ నడిచాను. ఇంతమందిని ఏ నాడూ చూసి వుండకపోవటం మూలాన, నా కళ్లకి మొగవాళ్లంతా ఒకే మాదిరిగాను, ఆడవాళ్లంతా ఒకే మాదిరిగాను కనుపించారు. రోడ్డుకి అవతల పక్క ఒక ఆడమనిషి కనుపించింది. పంతులమ్మ అనుకున్నాను. ఆ మనిషి చీదరించుకుం, తిడుతూ నన్ను నెట్టివేసింది. "మురికిచచ్చినాడా, కళ్లు కనపట్టంలేదట్రా" అని చెంప పగిలేటట్టు కొట్టింది. ఆమె పంతులమ్మ కాదు. ఎవ్వరో! నా కళ్లు తిరిగినై. చెంపమీద చెయ్యి పెట్టుకొని గోడ జరగిలబడి నిలబడ్డాను. ఆమె వెళ్లి పోయింది.

అప్పుడు నాకు తటింది. పంతులమ్మ మోసం చేసి వెళ్లిపోయిందని. నన్నెక్కడో జేర్పించి చదువు చెప్పిస్తానని చెప్పి ఆయమ్మ దగ్గర డబ్బు తీసుకొని, నన్ను విరగడ చేసుకొని వెళ్లి పోయింది. పంతులమ్మ ఎవ్వరో నాకు తెలియదు. యెక్కడవుంటుందో అసలే తెలియదు.



శం చెయ్యామా? కళ్లు యెక్కడకు తీసుకు పోతే అక్కడికి నడిచాను.

పొద్దుగూక వచ్చింది. పొద్దున్నుంచీ పంపుల్లో నీళ్లతప్ప కడుపులోకి యేమీ వెళ్లలేదు. ఆకలి మండుతోవుంది. కళ్లు తప్పకొళ్లయినై. పక్కనే ఒక అమ్మి అన్నంపొట్లాలు కట్టి అమ్ముతావుంది. పొట్లం అణా. యెక్కడిది? "బాబూ! ఆకలి. ఒకపైసా యివ్వండి" అని యిద్దరి ముగ్గురు పెద్ద మనుష్యులను అడిగాను. ఇవ్వలేదు. దగ్గరగా బస్సు ఆగింది. జనం త్రొక్కిసలాడుతూ యెక్కుతున్నారు. ఆ జనంలో యెవ్వరో ఒకరు యివ్వక పోతారా—అని అక్కడకు వెళ్లాను. ఒకరిద్దర్ని అడిగాను. అంటే అడుక్కు తినడం మొదలు పెట్టానన్నమాట! యెవ్వరూ దయతలచలేదు. నాకు దగ్గరలో బస్సు యెక్కటానికి ఒక పెద్ద మనిషి లాంకోటు వేసుకొని నిలబడి వున్నాడు. ఆయన లాంకోటు జేబులో నుంచి రూపాయి కాగితం పైకి కనుపిస్తా వుంది. ఏం చేస్తున్నానో తెలియకుండా ఆ జేబులోకి చెయ్యి పోనిచ్చాను. నన్ను పట్టుకున్నాడు. అక్కడ వున్న వాళ్లంతా తలో దెబ్బ వేశారు—"దొంగ ముండా కొడకా!" అన్నారు. దగ్గరవున్న పోలీసుని పిలిచి అతడికి అప్పగించారు.

ఆ రాత్రి నేను పోలీస్ స్టేషన్‌లోనే వున్నాను. తెల్లవారి నన్ను గదిలోనుంచి బయటకు తీసి, పెద్ద పోలీసుదగ్గరకు

తీసుకు వచ్చి నిలబెట్టారు. అక్కడ ఒక దొర వున్నాడు. ఆ దొరకు కొద్దిగా తెలుగు వచ్చు.

"వీడేనా?" అని అడిగాడు.

"అవును. ఈ పిల్లవాడే" అని జవాబు చెప్పాడు పెద్ద పోలీసు.

నన్ను గురించి అంతకు ముందే మాట్లాడు కున్నట్లున్నారు. నన్ను తన బడికి తీసుకు వెళ్లాడు దొర.

ఆ బడి పట్టణానికిదూరంగా కొండల మధ్య వుంది. ఒక మైలు దూరంలో చిన్న వూరు వుంది. ఆ వూరునుంచి చదువుకోటానికి పిల్లలు వస్తుంటారు. నా వంటిపిల్లలు పదిమంది అక్కడే తిని అక్కడే చదువుకుంటూ వున్నారు.

ఆ బడికి నన్ను తీసుకొని వెళ్లిన దొరే పెద్ద. ఇంకా చిన్న దొరలు ముగ్గురున్నారు. వాళ్లంతా కలిసి ఈ బడిని నడుపుతున్నారు.

పెద్దదొర పట్టణాన్నుంచి గొప్పగొప్ప వాళ్ళందర్నీ తీసుకవచ్చి బడిని చూపిస్తూ వుండేవాడు. అప్పుడు దిక్కులేక అక్కడే తిని చదువుకుంటున్న మమ్మల్ని పిలిచి, మా సంగతులన్నీ చెప్పమనేవాడు. నేను మా అమ్మసంగతి చెప్పేటప్పుడు, "ఆమె చెడుగా జీవించేది లెంకీ" అనేవాడు పెద్దదొర. నాకు మనస్సులో చాలా కష్టం వేసేది. కష్టం వేస్తే మాత్రం చేసేదేముంది? అట్లాగే నా సంగతంతా వారికి చెప్పేవాణ్ణి. "వీడే గనక నన్ను దయతలచి తీసుకురాకపోతే దొంగతనాలు అలవాటై ఈపాటికి ఏ జైల్లోనే వుండేవాణ్ణి" అని చెప్పేవాణ్ణి. నేను బస్సు ఎక్కి ఆయన జేబులోనుంచి రూపాయికాగితం ఏ విధంగా దొంగిలించానో చెప్పేవరకూ దొర నన్ను విడిచిపెట్టేవాడు కాదు. మా సంగతులన్నీ చెప్పిన తరువాత "ఇటువంటివాళ్ళ ప్రవర్తనను మార్చి మంచి వాళ్ళను చెయ్యటానికే ఈ బడి పెట్టాం. లేకపోతే వీళ్ళంతా దొంగలూ, తాగుబోతులూ, జూదర్లూ అయ్యేవారు" అని చెప్పేవాడు పెద్దదొర. గొప్పవాళ్ళంతా వాళ్ళకు తోచినట్లు చందాలిచ్చి వెళ్తుండేవాళ్ళు

ఈ మాదిరిగా నా సంగతి చెప్పుకోవలసి వచ్చినప్పుడల్లా కష్టంవేసేది. "మా అమ్మ చెడ్డది. చెడుగా బతికేది" అని చెప్పవలసి వచ్చినప్పుడల్లా కళ్ళల్లో నీళ్ళు తిరిగేవి. నేను చేసిన దొంగతనాన్ని గురించి చెప్పవలసి వచ్చినప్పుడల్లా గొంతులో ఏదో పట్టుకున్నట్టు అయ్యేది.

కాని మా యాతన పెద్దదొర గుర్తించేవాడు కాదు. ఆయనకు మేము యెంత చెడువాళ్ళమో, మా అమ్మలూ, అయ్యలూ యెంత చెడువాళ్ళో చెబితేగాని తృప్తిగా వుండేది కాదు. అట్లా చెబితేగాని తను యెంత మంచిపని చేస్తున్నదీ వచ్చిన గొప్పవాళ్లకి నచ్చదని ఆయన నమ్మకం. నిజమే కావచ్చు. కాని మా సంగతి? మేము లెక్కలోనివాళ్లం కాము. మా

కంటే మమ్మల్ని బతికించడానికి పోగయ్యే చందాలు గొప్పవి ఆయనకి. ఏ గొప్ప వాడు వచ్చినా, ఆ గొప్పవాని ముందు మేము మా సిగ్గును పరచవలసిందే. నేను 'మా అమ్మ చెడుది' అని చెప్పవలసిందే.

అలా చెప్పి ఆ రోజంతా ఏడుస్తూనే వుండేవాణ్ణి. వారం పదిరోజులు నిద్ర వచ్చేది కాదు అన్నం సయించేది కాదు. కన్నుమూస్తే అమ్మ కనుపించేది. కళ్ళ వెంట నీళ్ళు కారుస్తూ యెదురుగా నిల బడేది. "నన్ను అమ్ముకొని బ్రతుకుతున్నావా!" అని అడిగినట్లుండేది. అప్పుడు ఈ బతుకు బతికినదానికంటే చస్తే వచ్చే ఇబ్బంది ఏమిటి—అని అని పించేది నాకు. బతకటానికి "మా అమ్మ చెడ్డది. చెడుజీవితం జీవించింది" అని చెప్పుకోటానికి జంకని నేను, పెద్దవాణ్ణయితే చెయ్యని పని అనేది యేముంటుంది అట్లా దొర్లిపోయినయి రోజులు.

ఇవ్వాళ పొద్దున్న యెవ్వరో గొప్ప వాళ్ళు వస్తారని తెలిసింది. బడంతా శుభ్రంచేశారు. పిల్లలందరూ స్నానంచేసి, ఉతికిన బట్టలు కట్టుకొని పదిగంటలకల్లా బడిహాల్లో హాజరు కావలసిందని చెప్పారు. ప్రతిరోజూ మేము స్నానంచేస్తే చేసే వాళ్ళం, లేకపోతే లేదు. మాకు రెండు జతల బట్టలు వుండేవి, ఒకటి కట్టుకొని ఒకటి ఉతుక్కుంటూ వుండేవాళ్ళం. చిరిగితే మేమే అతుకులువేసి కుట్టుకునే వాళ్ళం. ఎవ్వరో గొప్పవాళ్ళు బడిని చూట్టానికి వచ్చినప్పుడు తప్ప మా సంగతి ఎవ్వరూ పట్టించుకునేవాళ్ళు కారు. ఎవరైనా వచ్చినప్పుడు మాత్రం అంతా సందడే.

పదిగంటలకల్లా మేము హాల్లోకి జేరాం. మేము జేరిన కొద్దిసేపటికే దొరలూ, బడిని చూట్టానికి వచ్చిన గొప్పవాళ్ళూ వచ్చారు. వాళ్ళల్లో ఒక్క ఆడ మనిషికూడా వుంది. బడి సంగతులూ, బడి దిక్కులేనివాళ్ళపట్ల చేస్తున్న పనీ చెప్ప మమ్మల్ని దగ్గరకు పిలిచాడు పెద్ద దొర; నా కాళ్ళు వణికినై.

"వీళ్ళందరూ దిక్కులేనివాళ్ళే· చెడు జీవితాలకు అలవాటు పడ్డవాళ్ళే. తాము చేస్తున్న నేరాలకు వాళ్ళను పోలీసువాళ్ళు పట్టుకుంటే మేము తీసుకువచ్చి చదువు చెపుతున్నాం. వీళ్ళ జీవితాలు ఇప్పుడు పూర్తిగా మారిపోయినై. ఇక్కడ జేరక ముందు వాళ్ళజీవితాలు ఎట్లా వుండేవో వీళ్ళే చెపుతారు, వినండి' అన్నాడు పెద్ద దొర.

గొప్పవాళ్లంతా చెవులు రిక్కించి వింటున్నారు. నేను ఆడమనిషివంక చూశాను. ఆమె చీరె సర్దుకొని కూచుంది— మా చెడబతుకులు వింటానికి. ఒక్కొక్కరూ చెపుతున్నారు. మధ్యమధ్య 'అయ్యో' 'పాపం' అని అంటూవున్నారు గొప్పవాళ్ళు, నావంతు వచ్చింది.

"ఈ పిల్లవాడి బ్రతుకు మీరు వినదగింది. చెప్పు" అన్నాడు పెద్దదొర.

నేను మెదలకుండా వుంటున్నాను.

"చెప్పు అబ్బాయ్" అంది ఆడమనిషి.

"తన జీవితం తలచుకుంటేనే ఏడుపు వస్తున్నట్టుంది, పాపం .... చూశారా, ఎట్లా కళ్ళవెంట నీళ్ళు పెట్టుకుంటున్నాడో?" అన్నారు ఒకరు

"ఈ పిల్లవాని తల్లి చెడ్డది. తండ్రి చెడ్డవాడు. బ్రతికినన్నాళ్లూ చెడుగా బ్రతికి చచ్చిపోయారు ఈ పిల్లవాడుకూడా తలిదండ్రులకు మల్లే చెడ్డగా బ్రతకటం మొదలుపెట్టాడు. మేము రక్షించి తీసుకున్నాం" అన్నాడు పెద్దదొర.

"పాపం" అన్నారు అంతా.

"చెప్పబ్బాయి నీ సంగతి" అంది ఆడమనిషి.

"నేను చెప్పను" అన్నాను.

"ఊఁ చెప్పు" అన్నాడు పెద్దదొర.

"నేను చెప్పను" అన్నాను. వీళ్ళ అమ్మల సంగతి వీళ్ళ అయ్యల సంగతి వీళ్లెందుకు చెప్పుకోరు, అనుకున్నాను.

చెప్పుతుంటే నా గుండెను అదిపించింది- వినిపించింది.

ఆ ఆడమనిషి నన్ను దగ్గరకుతీసి, "చెప్పు అబ్బాయి" అన్నది. నాకు ఆవిడ చేతులు చల్లగా తగిలినై మా అమ్మ జ్ఞాపకం వచ్చింది. ఇక అక్కడ నిలవలేకపోయాను పెల్లుబికివస్తున్న ఏడుపును బిగపట్టుకొని గదిలోకి పరిగెత్తాను.

గదిలోకి వచ్చిన పిల్లలు వెళ్ళిపోయారు. ఇక నేనే ఆ గదిలో ఉన్నది. పిల్లలు చెప్పినమాట నిజమే! ఇక పెద్దదొర నన్నిగదిలో వుండనివ్వడు. నేను బజారుకెక్కవలసిందే, ఎక్కుతాను. తప్పేది యేముంది! అడుక్కుతినవలసిందే. తింటాను. తప్పేది యేముంది? జేబులు కొట్టవలసిందే; కొడతాను, తప్పేది ఏముంది! అప్పుడు నాకు తెలిసివచ్చింది— మా అయ్యలో యేమన్నా చెడూ మా అమ్మలో ఏమన్నా చెడూ వుంటే దానికి కారణం యెవ్వరో! కారణం వీళ్లే— ఇటువంటివాళ్లే.